



ఖానాపూర్ : పథకాలను ప్రజలకు వివరిస్తున్న నాయకులు



పెంబి : శేట్‌పల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



ఖానాపూర్‌రూరల్ : కొత్తపేట్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


# జాన్సన్ నాయక్‌ను గెలిపించాలి

- ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్
- ఉట్నూర్‌లో ముమ్మర ప్రచారం
- ఊరూరా నేతల పర్యటన
- బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి

ఉట్నూర్, నవంబర్ 15 : ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, సీనియర్ నాయకుడు రవీందర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగడిబజార్, మెన్‌రోడ్‌లోని వ్యాపారుస్తులను కలుస్తూ ఇంటింటికీ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని పథకాలను కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అందించారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. మూడో సారి హ్యాట్రిక్ కొట్టి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా తీసుకెళ్తారని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్, బీజేపీ ప్రజల ముందుకు వస్తున్నారన్నారని మండిపడ్డారు. మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్, సలీం, వాసు, ధరణీ రాజేశ్, హను మంత్, పుష్పారాణి, బబిత, నాయకులు ఆశన్న, మల్లన్న తదితరులున్నారు.




ఉట్నూర్ : బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న జడ్పీచైర్మన్ జనార్దన్, నాయకులు



ఉట్నూర్‌రూరల్ : కర పత్రాలు అందిస్తున్న జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, నాయకులు

### బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

ఉట్నూర్ రూరల్, నవంబర్ 15: బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి జరిగిందని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ పేర్కొన్నారు. బుధవారం మత్తడి సుంగుగూడ, మత్తడి శంభుగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ కర పత్రాలు పంచారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ కారు గుర్తకు ఓటు వేసి ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, డీసీసీబి డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి, మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ముజీబ్, ఆత్రం సీతా గొంది గంగాధర్‌రావు, కుటికెల ఆశన్న, ముంజం గంగేశ్వర్, భక్తు రాజన్న, సిడాం సోనేరావు పటేల్, మరప బాదిరావు, ముక్బుల్, సిడాం రాంషావు, మంగం విషంరావు, పంద్ర ఆనంద్‌రావు, కనక లచ్చు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు. శ్యాంపూర్ గ్రామంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్ ముమ్మరం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంచుతూ జాన్సన్ నాయక్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. హస్నాపూర్ గ్రామంలో సర్పంచ్ జాదవ్ ఉపేందర్, ఎంపీటీసీ శారద నాయకులతో కలిసి కారుగుర్తుకు ఓటు వేసి, జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రకాశ్, జ్ఞానోబా, రామ్, అజ య్, జాదవ్ వసంత్, మాను, నాందేవ్, రౌఫ్, నాయకులు ఉన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను లక్కారం బీఆర్ఎస్ నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఉప్ప సర్పంచ్ కోత సత్తన్న, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దూట మహేందర్, కోడి బలవంత్, దర్శని గంగ రాజు, కుర్సెంగ భూమన్న, సాజిత్ సిద్ధిఖీ, జాడి కేశవ్, ముంజం ఆశన్న, సోము, అజ్జు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌రూరల్ : శ్యాంపూర్‌లో ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ శ్రీరాం జాదవ్

### బీఆర్ఎస్‌కే పట్టం కట్టండి

పెంబి, నవంబర్ 15 : పల్లెలు మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని జడ్పీటీసీ జానుబాయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శేట్‌పల్లి, జంగన్‌గూడ, సఖిగూడ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కారు గుర్తుకు ఓటు వేసి భూక్యా జాన్షన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రేపు జన్నారంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, శ్యాంరావ్, బీఆర్ఎస్ నాయకులు భూక్యా గోవింద్, గాండ్ల శంకర్, సుతారి మహేందర్, గోదూరి సరోజ, రామారావు పాల్గొన్నారు.

### ఖానాపూర్‌లో..

ఖానాపూర్/ఖానాపూర్ టౌన్, నవంబర్ 15 : పట్టణంలోని శివాజీనగర్, విద్యానగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కారు గుర్తుకు ఓటు వేసి భూక్యా జన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీ తో గెలి పించాలని కోరారు. దుకాణ సముదాయాల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు ఎనుగందుల నారాయణ, పిరాజీ, ద్యావతి రాజేశ్వర్, గుగ్గిళ్ల రాజేందర్, కిశోర్, రాము నాయక్, వెంకటప్పయ్య, చింత పండు రవి, ప్రవీణ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్ రూరల్, నవంబర్ 15 : కొత్తపేట్ గ్రామంలో సర్పంచ్ కాశవేణి సునీతా రాజన్న, బావపూర్‌లో సీర్ల లక్ష్మీనర్సయ్య ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఉపసర్పంచ్ రాజేందర్, కూరగాయల శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఎర్రగుంటలో..

దస్తురాబాద్, నవంబర్ 15 : మండలంలోని ఎర్రగుంట గ్రామంలో బుధవారం ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడప గడపకూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, నాయకులు అర్గుల రాజ నర్సయ్య, రామడుగు రమేశ్ రావు, నిమ్మతోట శివయ్య,దాసరి సుధాకర్, లోక శరత్ రెడ్డి, వంగాల సాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వర్గీకరణ పేరుతో దళితులకు బీజేపీ అన్యాయం



మాట్లాడుతున్న నేతకాని సంఘం నాయకులు

కడెం, నవంబర్ 15 : ఎస్సీల వర్గీకరణ పేరుతో ఐకమత్యంగా ఉన్న దళితుల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని, ఈ ప్రక్రియ ద్వారా దళిత ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నేతకాని సంఘం రాష్ట్ర నాయకుడు దుర్గె వెంకటేశ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాధికారం దిశగా ప్రయాణిస్తున్న దళితులకు అధికారం దూరం చేసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణలో బీజేపీ దళితుల ఓటు బ్యాంక్ కోసం వాడుకునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. అలాంటి పార్టీని దళిత ఉపకులాలు ఓటు ద్వారా వ్యతిరేకించాలని, మాల మహానాడు, నేతకాని ఉప కులాలు దీనిపై ఐక్యంగా పోరాటాలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కడెం, నవంబర్ 15 : చిన్నబెల్లాల్ పరిధిలోని పెర్కపల్లిలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ రాజేశ్వర్‌రావు, సీఈవో కాసుల రాజేందర్ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధరను నిర్ణయించి నట్లు తెలిపారు. ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులు కందుల సునీల్, ఎల్తపు శ్రీనివాస్ తదితరులున్నారు.



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడీసీసీ మేనేజర్ రాజేశ్వర్‌రావు

## గుడుంబా తయారీ చేస్తే చర్యలు

దస్తురాబాద్, నవంబర్ 15 : గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. రేవోజీపేట, మున్యాల తండా, ఎర్రగుంట గ్రామాల్లో బుధవారం సిబ్బందితో కలిసి ఆయన దాడులు నిర్వహించారు. 70 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. సిబ్బంది సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలన

దస్తురాబాద్, నవంబర్ 15 : మండలంలోని ఎర్రగుంట గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని బుధవారం సెక్టోరియల్ అధికారి, ఎంపీవో అనిల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, మరుగు దొడ్లు, ర్యాంపులు, మౌలిక వసతులు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శ ఇబ్రహీం పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

దస్తురాబాద్, నవంబర్ 15 : ఓటు హక్కును ప్రజలు నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి సూచించారు. మండలంలోని దేవునిగూడెంలో బుధవారం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అవగాహన కల్పించారు.